నమాజును (సలాత్) పాటించండి, మీ కుడి చేయి కలిగి ఉన్న వారిని (మీ ఆధీనంలో ఉన్న మీ సేవకులను, బానిసలను) దయగా చూడండి

అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరణం సమీపించినప్పుడు, ఆయన చివరిగా ముఖ్యమైన ఉపదేశం చేసినారు: "నమాజును (సలాత్)
పాటించండి, మీ కుడి చేయి కలిగి ఉన్న వారిని (మీ ఆధీనంలో ఉన్న మీ సేవకులను, బానిసలను) దయగా చూడండి. నమాజును పాటించండి, మీ ఆధీనంలో ఉన్న వారిని దయగా చూడండి." రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణదశలో కూడా ఆయన గుండెలో ఈ మాటలు ప్రతిధ్వనించాయి, ఆయన నాలుక మీద కూడా ఈ పదాలు చివరి వరకు వినిపించాయి. [ప్రామాణికమైన హదీథు] [అన్నసాయీ కుబరాలో మరియు ఇబ్న్ మాజహ్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చివరి శ్వాసల్లో తన సమాజానికి మాటి మాటికీ ఇచ్చిన ఉపదేశం: "నమాజును (సలాత్) పాటించండి, దాన్ని నిర్లక్ష్యం చేయకండి, ఎప్పుడూ జాగ్రత్తగా ఉండండి. అలాగే, మీ ఆధీనంలో ఉన్న సేవకులకు, బానిసులకు వారి హక్కులను ఇవ్వండి, వారిని దయగా చూడండి." ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం మరణదశలో ఈ మాటలను పదే పదే పునరావృతం చేస్తూ, చివరికి ఆయన గొంతులో ఈ మాటలు మాత్రమే మోగుతూ ఉండినాయి, నాలుక స్పష్టంగా పలకలేని స్థితిలో కూడా ఈ ఉపదేశాన్ని విడిచిపెట్టలేదు.

http://www.sunnah.global/hadeeth/te/show/66359